సంగారెడ్డి
నమస్తే తెలంగాణ
బుధవారం 25 డిసెంబర్ 2024
WEDNESDAY, DECEMBER 25, 2024

ప్లాస్టిక్ వినియోగంపై వర్తకులకు జరిమానా

వర్తకులకు జరిమానా రసీదు అందిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్

బొల్లారం, డిసెంబర్ 24: బొల్లారం మున్సిపల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్స్ వినియోగిస్తున్న పలు వ్యాపార యజమానులకు మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. మంగళవారం కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు స్థానిక ఫిష్ మార్కెట్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించగా 120 మైక్రాన్స్ కంటే తక్కువ మొత్తంలో వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరు వ్యాపార సముదాయాల యజమానులను హెచ్చరిస్తూ జరిమానా విధించి రసీదులు అందజేశారు. ఎట్టి పరిస్థితుల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామని యజమానులను మందలించారు. వర్తకులు, స్థానికులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి

బొల్లారం, డిసెంబర్ 24: మున్సిపాలిటీ పరిధిలోని బొల్లారం పబ్లిక్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు దేవదూతలు, శాంతా క్లాజ్ వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ వేణుపాల్ రెడ్డి, యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీసస్ క్రైస్ట్ బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకుంటారని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో పాస్టర్ జోబాబు, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, హెచ్ఎం ప్రభు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఓపెన్'లో ప్రవేశాలకు గడువు పెంపు

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 24: ఉమ్మడి మెదక్ జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో 2024-25 సంవత్సరానికి పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్ణీత అపరాధ రుసుముతో తత్కాల్ ప్రత్యేక అడ్మిషన్ గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ప్రకటనలో స్పష్టం చేశారు. పదో తరగతి ప్రవేశానికి సంబంధించి ఓసీ పురుషులకు రూ.1,400, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పురుషులు, మహిళలకు రూ.1,000, అందరికీ ప్రాస్పెక్టస్ ఖరీదు రూ.150, ఆన్‌లైన్ చార్జీలు అదనం, అపరాధ రుసుము కూడా అందరికీ రూ.100 ఉంటుందని వివరించారు. ఇంటర్మీడియట్ ప్రవేశానికి సంబంధించి ఓసీ పురుషులకు రూ.1,500, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పురుషులు, మహిళలకు రూ.1,200, అందరికీ ప్రాస్పెక్టస్ ఖరీదు రూ.300, ఆన్‌లైన్ చార్జీలు అదనం, అపరాధ రుసుము కూడా అందరికీ రూ.200 ఉంటుందని వివరించారు. నిర్ణీత ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత అధ్యాయన కేంద్రాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎస్.వెంకట స్వామి(80084 03635)ని సంప్రదించాలని సూచించారు.

ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

కోహీర్: పైడిగుమ్మల్‌లో ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న డీఎల్పీవో అమృత

కోహీర్, డిసెంబర్ 24: లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరగా పూర్తి చేయాలని జహీరాబాద్ డివిజన్ పంచాయతీ అధికారి అమృత మంగళవారం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పైడిగుమ్మల్, బిలాల్‌పూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సర్వేను ఆమె పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇంటి మంజూరుకు దరఖాస్తు చేసుకొన్న ప్రతిఒక్కరి నుంచి వివరాలు సేకరించాలన్నారు. డీఎల్పీవో వెంట ఎంపీవో వినోద్‌కుమార్, తదితరులున్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

కంది, డిసెంబర్ 24: గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన కంది, కలివేముల, చెర్లగూడెం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఇండ్ల కోసం సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా చేపడుతున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కంది మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 9,444 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటివరకు 3800 దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేతకీలో మాజీ చైర్మన్ ప్రత్యేక పూజలు

మాజీ చైర్మన్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

ఝరాసంగం, డిసెంబర్ 24: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కేతకీ ఆలయ అధికారులు మాజీ చైర్మన్‌కి పూలమాల శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్, ఆలయ మాజీ చైర్మన్ నీలా వెంకటేశం, ఆలయ సిబ్బంది రమేశ్, ఈరన్న, సాయి, తమ్మలి గుండప్ప ఉన్నారు.

పేదింటి పెండ్లికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరి నర్సింహులు

గుమ్మడిదల, డిసెంబర్ 24: పేదింట్లో జరిగే ఆడబిడ్డ పెండ్లికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయమందించారు. మంగళవారం మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కుమ్మరి భూమవ్వ కూతురు పూజా పెండ్లికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సాయమందించారు. నగదును స్థానిక బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరి నర్సింలు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.

గాలిలో దీపంలా లైన్‌మెన్ల భద్రత

పటాన్‌చెరు, డిసెంబర్ 18: గాలిలో దీపంలా విద్యుత్ కార్మికుల భద్రత మారింది. విద్యుత్ స్తంభం ఎక్కే కార్మికులకు ఇవ్వాల్సిన భద్రత పరికరాలు ఇవ్వకపోవడం ప్రాణాంతకంగా మారుతున్నది. అభద్రత నడుమ, సేఫ్టీ పరికరాలు లేకుండా లైన్‌మెన్లు, హెల్పర్లు, కాంట్రాక్టు కార్మికులు పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడింది. విద్యుత్ స్తంభాల పైనుంచి పడి కార్మికులు మరణించడం, తీవ్రంగా గాయపడటం తరచుగా జరుగుతున్నా విద్యుత్‌శాఖలో కార్మికుల భద్రతపై దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. స్తంభం ఎక్కే హెల్పర్లు లేదా కార్మికులు తప్పనిసరిగా శాఖాపరంగా లైన్‌క్లియర్ తీసుకోవాలి. పని ప్రదేశంలో ఎర్తింగ్ ఏర్పాటు చేయాలి. హ్యాండ్ గ్లౌజ్, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి. ఒకవేళ అకస్మాత్తుగా విద్యుత్ ప్రవహిస్తే గ్లౌజ్‌లు, ఎర్తింగ్‌లు ప్రమాదం జరగకుండా కాపాడుతాయి. ప్రమాదకర పరిస్థితిలో కిందపడినా తలకున్న హెల్మెట్ రక్షణ కల్పిస్తుంది. ఈ జాగ్రత్తలు తీసుకోకుండానే చాలాచోట్ల హెల్పర్లు, లైన్‌మెన్లు పనులు చేస్తున్నారు. పై చిత్రంలోని దృశ్యం తెల్లాపూర్ మున్సిపాలిటీలోని పాటి గ్రామంలో కనిపించింది. ప్రాణాలు పణంగా పెట్టి ఒక కార్మికుడు విద్యుత్ స్తంభంపై పనిచేయడం 'నమస్తే తెలంగాణ' కెమెరాకు చిక్కింది. విద్యుత్ స్తంభాలు ఎక్కే ప్రతి కార్మికుడికి రక్షణగా సేఫ్టీ పరికరాలు ఇవ్వాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై, పంచాయతీలపై, మున్సిపాలిటీలపై ఉంది.

పాటి గ్రామంలో స్తంభంపై ప్రమాదకరంగా పనిచేస్తున్న కార్మికుడు(ఫైల్)

పాక నిర్మాణానికి దరఖాస్తు చేస్తే కాదంటారా?

పంచాయతీ కార్యాలయం ఎదుట పశువులను కట్టేసి నిరసన

మంభాపూర్‌లో పశువులను కట్టేసి నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

గుమ్మడిదల, డిసెంబర్ 24: ఉపాధి హామీ పథకం ద్వారా పాడి రైతులు పశువుల పాక నిర్మాణానికి అవకాశం ఉన్నా పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులు స్వీకరించకపోవడంతో గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ఎదుట పశువులను కట్టేసి ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మంభాపూర్ గ్రామానికి చెందిన 15 మంది రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకలను నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. పాక నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.60 వేల నుంచి రూ. లక్షా 20 వేల వరకు నిధులు మంజూరు కానున్నాయి. ఆ గ్రామానికి చెందిన 15 మంది రైతులు పశువుల పాక నిర్మించుకోవడానికి పంచాయతీ కార్యదర్శి రాంబాబుకు దరఖాస్తు చేయడానికి వెళ్తే అభ్యంతరం చెప్పడంతో ఆగ్రహించిన రైతులు మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూ పశువులను కట్టేసి నిరసన తెలిపారు. స్థానిక పాడి రైతులు ఎంపీడీవో ఉమాదేవికి ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆమె జీపీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించడంతో ఆందోళనను విరమించారు. స్థానిక నాయకులు సీహెచ్ ప్రకాశ్ ఉన్నారు.

బొంతపల్లిలో గణితశాస్త్ర ఎగ్జిబిషన్

ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో రాంబాబు, ఉపాధ్యాయుడు ప్రసాద్

గుమ్మడిదల, డిసెంబర్ 24: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణితశాస్త్ర ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. మంగళవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ బొంతపల్లిలో హెచ్ఎం రాంబాబు, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు గణితశాస్త్ర ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఇందులో రకరకాల ఎగ్జిబిట్‌ను 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈవో రాంబాబు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నారంలో యూజీడీ పనులు ప్రారంభం

అన్నారంలో యూజీడీ పనులను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ మురళి

గుమ్మడిదల, డిసెంబర్ 24: యూడీజీ పనులతో గ్రామాన్ని స్వచ్ఛత వైపు తీసుకుపోతామని మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అన్నారం గ్రామంలో రూ.30 లక్షల జీపీ, ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను జీపీ కార్యదర్శి సంగీతతో కలిసి మాజీ సర్పంచ్ మురళి, సీనియర్ నాయకుడు మద్దీ ప్రతాప్‌రెడ్డి, మద్ది వీరారెడ్డి వాయువిహార్ కాలనీ నుంచి యూజీడీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే యూజీడీ పనులు 80 శాతం పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన పనులు పూర్తి చేయనున్నట్లు చెప్పారు. నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్: కేక్‌లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

చర్చిలకు క్రిస్మస్ కేకులు పంపిణీ

అమీన్‌పూర్, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని చర్చిలకు మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి మంగళవారం తన నివాసంలో కేకులను పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రకళ గోపాల్,కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు,మహిపల్ రెడ్డి, నాయకులు కొల్లూరి యాదగిరి, పాస్టర్లు పాల్గొన్నారు.

చర్చిలకు కేక్‌లు పంపిణీ

రామచంద్రాపురం, డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని భారతీనగర్, ఆర్సీపురం డివిజన్‌లోని చర్చిలకు కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పానగేశ్ పండుగ కేక్‌లను పంపిణీ చేశారు. భారతీనగర్ డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు చర్చిల పాస్టర్లకు కేక్‌లు అందజేశారు. ఆర్సీపురం వార్డు కార్యాలయంలో పాస్టర్లకు కార్పొరేటర్ పుష్పానగేశ్ కేక్‌లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నర్సింహా, దేవేంద్రాచారి, సత్యనారాయణ, అజీముద్దీన్, వెంకట్‌రెడ్డి, సంపత్‌గౌడ్ పాల్గొన్నారు.

పటాన్‌చెరులో..

పటాన్‌చెరు, డిసెంబర్ 24: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని చర్చిలకు కేక్‌లను పంపిణీ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు నర్సింహారెడ్డి. ఆతీక్ ఉన్నారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో..

పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని చర్చిలకు తన నివాసంలో కేకులు అందజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రామచంద్రాపురం: కేకులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పటాన్‌చెరు: కేకులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

వార్షికోత్సవానికి ఎల్లమ్మ ఆలయం ముస్తాబు

బొల్లారం డిసెంబర్ 24: జిన్నారం మండలం జంగంపేటలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలను ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. రెండు రోజులపాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా 26వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అమ్మవారికి పంచామృత సహస్ర ఘటాభిషేకం, అలంకరణ, అర్చన, చండీ హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి, హారతి పూజలను నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, అనంతరం రేణుక ఎల్లమ్మ, జమదగ్ని మహర్షి పల్లకీ ఊరేగింపు ఉంటుంది. 27న అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం, ఉదయం 10 గంటలకు అమ్మవారికి బోనాల సమర్పణ వంటి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

వైభవంగా ఎల్లమ్మ కల్యాణం

బొల్లారం, డిసెంబర్ 24: జిన్నారం మండల కేంద్రానికి చెందిన గవిండ్ల వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి కల్యాణానికి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర యువత నాయకుడు వెంకటేశం గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డికి నివాళి

రామచంద్రాపురం, డిసెంబర్ 24: ఆర్సీపురం మాజీ ఎంపీటీసీ, మల్లికార్జునగర్‌కాలనీ గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత పెద్ద మైల్ లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అంత్యక్రియలో పాల్గొని ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు.

ఆర్థికసాయం అందజేత

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 24: మంచినీటి సరఫరా చేసే కార్మికుడి కుటుంబానికి కార్మికులు ఒక రోజు వేతనాన్ని అందించారు. మంచినీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న సంగయ్య ఇటీవల మరణించాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని తోటి కార్మికులు పరామర్శించి తమ ఒక రోజు వేతనాన్ని రూ.49 వేలను ఆర్థిక సహాయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

నల్తూరును కొత్త బల్దియాలో కలుపాలి

బొల్లారం డిసెంబర్ 24: జిన్నారం మండలంలో గడ్డపోతారం గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయనున్న తరుణంలో నల్తూరు గ్రామాన్ని కొత్త మున్సిపాలిటీలో విలీనం చేయాలని గ్రామస్తులు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపితే అన్ని విధాలా మేలు జరుగుతుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేత

హరీశ్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న మైత్రి క్రికెట్ క్లబ్ ప్రతినిధులతో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

పటాన్‌చెరు, డిసెంబర్ 24: సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో కలిసిన మైత్రి క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌తో కలిసి మైత్రి గ్రౌండ్, క్రికెట్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతరెడ్డి, కార్యదర్శి రవీందర్‌గిరి, మాజీ అధ్యక్షుడు ఎల్లయ్య హైదరాబాద్‌లో హరీశ్‌రావును కలిసి ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రెడ్డి చేస్తున్న దురాక్రమణలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో పటాన్‌చెరులోని క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించేలా క్రికెట్ లీగ్స్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన హరీశ్‌రావు తక్షణమే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు జగన్మోహన్‌రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అనంతరం కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ క్రీడాకారులకు అండగా బీఆర్ఎస్ నాయకులుంటారన్నారు. ఉమ్మడి జిల్లా క్రీడాకారులకు సమన్యాయం జరగాలని హరీశ్‌రావు సహాయం కోరామన్నారు. కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు రాజు, ఇసాక్, ఎంఎన్‌రావు, నందకిశోర్, సంహాస, పాపారావు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర

ఈశ్వరాపురంలో అయ్యప్ప స్వామి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 24: అయ్యప్ప స్వామి శోభాయాత్రను మంగళవారం మండల పరిధిలోని ఈశ్వరాపురంలో వైభవంగా నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ బక్క బలరాం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి శోభాయాత్ర కనుల పండుగగా సాగింది. గురుస్వామి గంగాధర శర్మ పర్యవేక్షణలో కేరళ వాయిద్య కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శోభాయాత్ర సందర్భంగా గ్రామంలో అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. ఈ శోభాయాత్రలో గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భగీరథ ట్రయల్ రన్ విజయవంతం

కేబీఆర్ కాలనీలో ట్రయల్ రన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి

బొల్లారం డిసెంబర్ 24: మిషన్ భగీరథ పథకం ద్వారా మున్సిపాలిటీ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తున్నామని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కేబీఆర్ కాలనీలో మిషన్ భగీరథ ట్రయల్ రన్‌ను చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రూ.26కోట్లతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్పయాదవ్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, మున్సిపల్ ఏఈ కిష్టయ్య, కౌశిక్, వాటర్ బోర్డు సిబ్బంది, కాలనీవాసులు జనార్దన్, నబి, సంగమేశ్, మల్లారాజు, మహిళలు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డ్ ఐడీఏ కాలనీ, 17వ వార్డులో మున్సిపల్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు చైర్‌పర్సన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హనుమంత రెడ్డి, రాధా పరశురాం, ఏఈ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ యాదగిరి గౌడ్, స్థానికులు సిధారెడ్డి, శ్రీశైలం, బాలయ్య, పురుషోత్తం, సాయినాథ్ రెడ్డి, రాము, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

జహీరాబాద్, డిసెంబర్ 24: క్రిస్మస్ వేడుకలకు జహీరాబాద్‌లోని మెథడిస్ట్ చర్చి రంగురంగుల విద్యుద్దీపాలతో ముస్తాబైంది. క్రిస్మస్ ట్రీలు, క్రీస్తు జననాన్ని తెలిపే పూరిపాక ఘట్టాలు అందంగా అలంకరించారు. మంగళవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఏర్పాటు చేశారు. క్రిస్మస్ వేళ షాపింగ్ మాల్స్ ప్రజలతో కిటకిటలాడాయి. వ్యాపారులు భారీగా కేక్‌లు తయారు చేసి అమ్మేందుకు సిద్ధమయ్యారు.

పొంపాడులో పశువైద్య శిబిరం

రాయికోడ్, డిసెంబర్ 24: పశు పోషకులు తమ పశువులు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ పాండ్యన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పొంపాడు గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలోని అన్ని పశువులకు వివిధ రకాల వ్యాధులకు చికిత్స అందించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో సిబ్బంది తుక్కారెడ్డి, బాబయ్య, శివకుమార్, మైనోద్దీన్, రైతులు ఉన్నారు.

ఎస్పీ ఆకస్మిక తనిఖీ

పటాన్‌చెరు, డిసెంబర్ 24: బీడీఎల్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ చెన్నూరి రూపేశ్ తనిఖీ చేశారు. మంగళవారం పటాన్‌చెరు మండలం బీడీఎల్ భానూర్ పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీలు జరిగాయి. సీఐ స్వామిగౌడ్ ఎస్పీకి స్వాగతం పలికారు. పోలీసులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి గౌరవవందనం సమర్పించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్క నాటారు. పలు రికార్డులను పరిశీలించి, నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. బ్యారక్ పరిశుభ్రతను చెక్ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌ను పగడ్బందీగా విచారణ చేప